# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

## వినదగునెవ్వరు చెప్పిన...

**-కొత్తపల్లి ఉదయబాబు**

"గుడ్‌మాణింగ్ అంకుల్"

హాల్లో పేపర్ చదువుతున్న నన్ను విష్ చేసి పేపర్‌లో కొంత భాగాన్ని తీసుకుని చదవసాగాడు ప్రకాష్.

ప్రకాష్ నా కొలీగ్ ఆనందరావు కొడుకు. నేను, అతను జిల్లా పరిషత్తులో స్కూల్ అసిస్టెంట్స్‌గా పనిచేస్తున్నాము. నేను మేథ్స్, అతను సోషల్ స్టడీస్.

ప్రకాష్ ఆనందరావుకు పెళ్లయిన ఎనిమిదేళ్లకు పుట్టాడు. వాడు అడిగిందే తడవుగా తమ ప్రాణమైనా ఇచ్చేసేటంతగా ఒక్కమాటలో చెప్పాలంటే ఏడుమల్లెల ఎత్తుగా పెంచుతున్నారు వాడిని. వాడికి అసలు నేలమీద కూర్చోవడమే ఇష్టం ఉండదు. నేను, నా క్రమశిక్షణ వలన నా ముందు ఉన్నంతసేపు తప్పదన్నట్లు నేలమీద అంపశయ్యమీద భీష్ముడిలా కూర్చుంటాడు. ఎందుకంటే వాడి ఇంట్లో వాడికి ఒక సెపరేట్ రూమ్. ఆ రూమ్‌లో కంప్యూటర్, వీడియోగేమ్స్, ఎసి, అత్యాధునిక ఆడియో సిస్టమ్, పాప్ మ్యూజిక్ ఆల్బమ్స్...ఎన్నో ఎన్నెన్నో ఖరీదైన బొమ్మలు. ఆ ఒక్క రూమే సుమారు రెండులక్షల విలువ



చేస్తుంది. భార్యాభర్తలు ఇద్దరూ టీచర్స్. పైగా రిజర్వేషన్ కులం. పేపర్ చదువుతూ వాడిని గమనించడం నాకు అలవాటు. హఠాత్తుగా వాడి మొహంలో ఉత్సాహం కనిపించింది. ఏమిటా అని చూశాను. అది క్రైం కార్నర్ పేజి.

ఎవరో ఇంజనీరింగ్ విద్యార్థి మూడో సంవత్సరం చదువుతున్నాడు. ప్రేమ విఫలం చెంది ఆత్మహత్య చేసుకున్నాడు.

ఆ పేజీలోనే మరోవార్త. అక్కయ్య పెళ్లికని వెళ్లి వచ్చిన ఇంజనీరింగ్ విద్యార్థిని ఇంటికి వచ్చాక ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుంది.

వార్తలు నేనూ చదివాను. తమ మీదనే ఆశలనీ, నమ్మకాలనీ పెట్టుకుని తమ కష్టార్జితమంతా వారి భవిష్యత్తు బాగుండాలని ధారపోసే తల్లిదండ్రులకు చావాలనుకునే తమ నిర్ణయం ఎంతటి శూన్య భవిష్యత్తును మిగుల్చుతుందో ఈ తరం పిల్లలు ఎందుకు అర్థం చేసుకోరు?

జీవితం అన్నాక ప్రతీ క్షణమూ సక్సెస్సే ఉండదు. కొన్ని ఫెయిల్యూర్స్ కూడా ఉంటాయి. అతి చిన్న ఫెయిల్యూర్‌ని కూడా తట్టుకోలేని స్థితిలో



## తర'గని' అభిమానం

హాస్మి అనే తన అసలుపేరుతో కాకుండా స్క్రీన్ కోసం టబూగా పేరు మార్చుకుని ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్న పొడగరి టబూ ఖాతాలో ఎన్నో అవార్డులు చోటుచేసుకున్నాయి. హైదరాబాద్ అంటే ఎంతో ఇష్టం అని చెప్పే టబూ 1995లో ఫిల్మ్‌ఫేర్ అవార్డుతో పాటూ ఎన్నో అవార్డుల్ని సొంతం చేసుకుంది. ఎంత పోటీ ఉన్నా ప్రేక్షకులు తనపట్ల చూపించే అభిమానం చెక్కుచెదరలేదంటోంది.




పిల్లలు పెరుగుతున్నారంటే కారణం ఎవరు? ఆటుకి పోటుకీ తట్టుకునేలా, కనీస మౌలిక విలువలు తెలుసుకునేలా పెంచని తల్లిదండ్రులదే లోపమేమో అనిపిస్తుంది. తమ పిల్లలు ఎక్కడో ఉన్నతస్థితిని ఉండాలనుకునే అత్యాశే కారణం కావచ్చునేమో. పేపరు తిరగేస్తూ యథాలాపంగా అడిగాడు ప్రకాష్.

"ప్రదీప్ లేడా అంకుల్?"

"ఉన్నాడు' అని వాడికి సమాధానం చెప్పి-

"ప్రదీప్ నీ కోసం ప్రకాష్ వచ్చాడు" అని అరిచాను.

"వస్తున్నాను నాన్నగారూ!" అని సమాధానం వచ్చింది.

"ఏం ఈవేళ క్రికెట్టుకు వెళ్లరా?" అడిగాను నేను.

"నీరసంగా ఉంది అంకుల్" అంటూ నేనందించిన మెయిన్ పేపర్ ఫస్ట్ పేజీలో బాక్స్ ఐటెంని చూస్తూనే కళ్ళు పెద్దవి చేసి చదవసాగాడు.

'రెండురోజుల్లో పదవతరగతి పరీక్షా ఫలితాలు' అన్న టైటిల్ అది.

"నేను వెళ్తానంకుల్. ప్రదీప్‌కి చెప్పండి" నల్లబడిన ముఖంతో ప్రకాష్ నా సమాధానం కోసం చూడకుండా వెళ్లిపోయాడు గబగబా.

అప్పుడే వచ్చిన ప్రదీప్ "అదేంటి నాన్నగారూ! వాడు వెళ్లిపోతున్నాడేం!" అని అడిగాడు.

"నీరసంగా ఉందట. అది సరేగానీ వాడు ఏ పేపరైనా పాడుచేశానని నీకు చెప్పాడా?" అనుమానంగా అడిగాను నేను.

"నాకూ తెలీదు నాన్నగారు. వాడి సెంటర్ మున్సిపల్ హైస్కూలు. నా సెంటర్ పోస్ట్ బేసిక్ స్కూలు" అన్నాడు ప్రదీప్.

"డాడీ! మీ స్టూడెంటట మీకు ఫోన్?" అంటూ ఫోన్ తెచ్చి అందించింది అనూష.

అనూష నాకూతురు.

నేను అనూషను సీరియస్‌గా చూస్తూ ఫోన్ అందుకున్నాను.

"హలో ఎవరూ?"

"సార్! నేను సుజాతను. ఎలా ఉన్నారు సార్?"

"బాగున్నానమ్మా! ఏమిటి విశేషాలు?"

"సార్! రేపో, ఎల్లుండో రిజల్ట్స్ వస్తాయట సార్!"

"అవునమ్మా! ఈసారి ఫలితాలు ఎలా ఉంటాయో, అధికారుల నుంచి ఏ విమర్శలు ఎదుర్కోవాలో అని ఆరాటంగా ఉంది"

"మీరు, మీ టీచర్స్ అందరూ చాలా బాగా కష్టపడి మా చదువు పట్ల ఎంతో శ్రద్ధ తీసుకుని చదివించారు సార్! తప్పకుండా అందరమూ పాసవుతాము. కానీ..."

"చెప్పమ్మా! ఏంటి నీ సందేహం?"

"సోషల్ సబ్జెక్టు అనుమానం సార్! మీ ఫ్రెండు గారని మీకు నామీద కోపం వస్తుందేమో గానీ అన్నీ క్వశ్చన్ బ్యాంకులో టిక్కులు పెట్టి చదివేయండి అనేవారు. ఒక ప్రశ్న అంటే ఒక్క ప్రశ్న కూడా వివరించి చెబితే ఒట్టుసార్? ఇంట్లో పరీక్ష ఫెయిలైతే కోప్పడతారు సార్! అందుకని భయంగా ఉంది సార్?"

"చూడమ్మా! ఏం భయం లేదు. నువ్వు తప్పక పాసవుతావు. ఒక వేళ ఫలితం మరోలా వచ్చినా ఆవేశంతో తొందరపడి నిర్ణయాలు తీసుకోవద్దు" అన్నాను అర్థోక్తిగా. సుజాత పకపకా నవ్వింది.

"మీచేత ఒకసారి గడ్డి పెట్టించుకున్నాక కూడా అలా ఎందుకు చేస్తాను సార్? అయినా దేవుడు మనకి జన్మనిచ్చింది ఏదో ఒక చిన్న పరీక్షలు ఫెయిలైతే చచ్చిపోవడానికి కాదు కదా సార్?

చదువు బాగా చదివే వారికి జీవనాధారం. చదువు మాలాంటి పేదోళ్లకి జీవితంలో ఒక భాగం. మాలాంటి వాళ్లకి చదువే జీవితం కాదు సార్! అందుకని నేను అలాంటి పిచ్చి పనులేవీ చెయ్యను. సరే ఉంటాను సార్! ఫలితాలు వచ్చాక ఫోన్ చేస్తాను సార్" సుజాత ఫోన్ పెట్టేసింది.

ఫోన్ ప్రదీప్ చేతికి ఇచ్చాను.

"ఫోను నేను తెస్తే అన్నయ్య కిస్తారేం?'' మూతి ముడుచుకుంటూ అడిగింది అనూష.

"నాన్నగార్కి డాడీ అని పిలవడం ఇష్టం ఉండదని తెలిసి కూడా ఎందుకలా పిల్చావు? తెలుగు వాళ్లం మన తెలుగుని మనమే గౌరవించుకోకపోతే ఎలా? అని నాన్నగారు ఎన్నిసార్లు చెప్పారు నీకు? అందుకే నాన్నగార్కి నీ మీద కోపం వచ్చింది'' అనేసి ఫోన్ తీసుకుని లోపలకు వెళ్ళిపోయాడు ప్రదీప్.

"సారీ డాడీ!''అనబోయి నాలిక కరచుకుని "క్షమించండి నాన్నగారూ! ఇంకోసారి అలా పిలవను. నిజంగా!'' అని నా గడ్డం పుచ్చుకుని బ్రతిమాలి నా బుగ్గ మీద ముద్దు పెట్టి వెళ్లిపోయింది అనూష. గదిలోకి నిష్క్రమిస్తూ నా కోపం పోయిందా లేదా అని వెనక్కి తిరిగి చూసింది.

నన్నెలా చల్లబరచాలో దానికి బాగా తెలుసు. నా కోపం పోయినట్టుగా చిరునవ్వు నవ్వి ఫ్లయింగ్ కిస్ విసిరాను. సంతృప్తిగా నవ్వి లోపలికి వెళ్లిపోయింది అనూష.

* * *

శ్రీమతి టీ ఇచ్చి వెళ్లిపోయింది, దానిని చిప్ చేస్తూ ఆలోచనలో పడ్డాను.

నేను, ఆనందరావు పనిచేసేది తెలుగు మీడియం స్కూల్లో. మా పిల్లలు చదివేది మాత్రం పేరు మోసిన ఇంగ్లీషు మీడియం కాన్వెంట్‌లో. వారి బేసిక్ బాగుండడం కోసం ఇంగ్లీషు మీడియంలో వేసినా తెలుగుభాష పట్ల ఉపాధ్యాయుడిగా, తండ్రిగా నా బాధ్యత నేను మర్చిపోలేదు.

ప్రతిరోజూ మా అమ్మ నా చిన్నతనంలో ఏ పనిచేసిందో అదే పని నేనూ చేశాను. రామాయణ, భారత, భాగవతకథలు ప్రతిరోజూ సాయంత్రం పిల్లలిద్దరినీ పార్కుకి తీసుకువెళ్తూ చెప్పేవాడిని. ఈనాడు ఆ పాత్రలు సమాజంలో ఉంటే వారు ఎలా ప్రవర్తిస్తారో ఊహించి చెప్పమనేవాడిని. ప్రదీప్‌లో నా ఆలోచనతో క్రియేటివిటీ డెవలప్ అయి పిల్లల మాసపత్రికలకు లాజిక్‌తో కూడిన చిన్న చిన్న కథలు రాసి పంపే స్థాయికి ఎదిగాడు వాడు.

వాడిలో ఉత్సాహం చూసి ప్రోత్సహించి తప్పులు కరెక్టు చేసి పంపేవాడిని. సుమారు ఇరవై కథల దాకా ప్రచురింపబడ్డాయి. ఇప్పుడు తెలుగు గ్రామర్ మీద పట్టు సాధించే ప్రయత్నం చేస్తున్నాడు.

తాను స్వంతంగా తెలుగులో ఒక పద్యం రాయాలన్నది వాడి అభిలాష.

ఎన్నో పద్యగాన పోటీలలో ప్రథమ బహుమతులు పొందాడు. సుమారు ఆరేడు శతకాలు అనర్గళంగా అర్థసహితంగా చెప్పగల సమర్థుడు.

క్లాసులో తెలుగు ఫస్ట్ వాడిదే. మన మాతృభాషను మనం కాపాడుకోవాలంటే మన పిల్లలలో దాని బీజాలను శ్రద్ధగా నాటాలి. ఆ శ్రద్ధకు సానబట్టి వారిలో తెలుగు భాష పట్ల మమకారాన్ని పెంచాలి. మమకారం పెరిగితే భాష పట్ల అభిరుచి, అభిమానాన్ని మరింత ఇనుమడింపచేస్తుంది. భాష పట్ల అభిమానంతో దాని లోతులు, పూర్వచరిత్ర తెలుసుకునే ప్రయత్నం చేస్తాడు విద్యార్థి. ఇది ఆంధ్రదేశంలో పుట్టిన ప్రతీ పౌరుడి బాధ్యత. మన బాధ్యతను మనం సక్రమంగా నిర్వర్తిస్తే తెలుగుభాష ఎప్పటికీ అమృతభాషే.

"దేశభాషలందు తెలుగు లెస్స! ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అని కీర్తింపబడ్డ తెలుగుభాషకు ప్రాచీనభాష హోదా రావాలన్న కృషి అభినందనీయం''

"నువ్వు లెక్కల వాడివై ఉండి తెలుగంటే ఇంట్రస్టేమిటయ్యా అసహ్యంగా'' అంటాడు ఆనందరావు.

"ఎవరి పిచ్చి వారికానందం'' అని నవ్వి ఊరుకుంటాను నేను.

"పిల్లలు ఎప్పుడూ లెక్కలే చేస్తుంటారు. మా సోషలు కూడా చదవమని మంచి స్కోరింగ్ సబ్జెక్టని చెప్పవయ్యా బాబూ!'' అని నన్ను రిక్వెస్ట్ చేశాడు ఓసారి. నాకు ఒళ్ళు మండిపోయింది.

"మన సబ్జెక్టును మనం పిల్లల హృదయాలకు హత్తుకునేలా బోధిస్తే ఏ సబ్జెక్టు అయినా పిల్లలు ఆనందంగా స్వీకరిస్తారు. నీ సబ్జెక్టు చదవమని నేను రికమండేషన్ చెయ్యడం చాలా తప్పు. అది పిల్లలకు నీ పట్ల గౌరవాన్ని తగ్గిస్తుంది. నన్ను క్షమించు'' అన్నాను.

"అంటే పిల్లలకు నీ అంత బాగా నేను పాఠం చెప్పట్లేదనేగా నువ్వు చెప్పేది. ఒక్కటి గుర్తుంచుకో ఉదయ్. పిల్లలు నీ లెక్కలు బాగా చేస్తూ ఉండి ఉండవచ్చు. కానీ వాళ్ళు పాసవ్వాల్సింది లెక్కలు ఒక్కటే కాదు. అయిదు సబ్జెక్టులతో పాటూ సోషల్ కూడా పాసయితేనే రిజల్టు వచ్చేది. గుర్తుపెట్టుకో. అసలు ఆ గాడిదలకు సోషలంటేనే లెక్కలేదు. ఏ చెత్త రాసినా మార్కులు వేసేస్తారనే నమ్మకంతో ఉన్నారు. నేను ఇక్కడ వేస్తాను. పబ్లిక్‌లో ఎవరేస్తారు?'' అన్నాడు కోపంగా.

"నువ్వు ఇక్కడ ఏ చెత్త రాసినా మార్కులు వేయకు. పాయింట్స్ ప్రకారం రాస్తేనే మార్కులు పడతాయనే నమ్మకాన్ని వాళ్లల్లో పెంచు. తప్పక నీ సబ్జెక్టు అంటే ప్రాణంగా భావిస్తారు'' అన్నాను.


## దొంగని పట్టిచ్చిన కట్టుడు పళ్ళు

అర్జంటైనాలో కార్డోబాకి చెందిన జువాన్ నవారో ఇంట్లో దొంగలు పడ్డారు. పోలీసులొచ్చి ఇల్లు సోదా చేస్తుండగా తనకు కనబడిన ముసుగు దొంగ కట్టుడుపళ్లని పోలీసులకు అప్పగించాడతను. అయితే రెండురోజుల తర్వాత నవారో స్వంత మేనల్లుడు బోసినోటితో ఇంటికొచ్చేసరికి అనుమానం వచ్చి పోలీసులతో చెప్పాడు. వాళ్ళొచ్చి ఆ కట్టుడుపళ్లని అతనికి పెట్టేసరికి సరిగ్గా సరిపోయాయిట. ఒక దొంగని కట్టుడుపళ్ళు పట్టివ్వడం ఇదే మొదటిసారి అని పోలీసులు ఆశ్చర్యపోతున్నారు.

## సోమరి కోర్టు

బీజింగ్‌లో ఉన్న ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీ దొంగతనం, రేప్, మర్డర్‌లాంటి వందరకాల నేరాలని యేళ్ళుగా వాటికి పడుతున్న శిక్షల్ని మౌలికంగా తీసుకుని ఒక ప్రోగ్రాం తయారుచేసిందిట. దాని ఆధారంగా జిచువాన్ జిల్లా ప్రజాకోర్టు ఇటీవల 1500మంది నేరస్థులకి శిక్షలు ఖరారుచేసిందిట. కేసులన్నిటినీ ఒక మూసలో చూస్తూ కంప్యూటర్ ప్రోగ్రాం ఆధారంతో శిక్షలు విధించి నేరారోపణని ఒక ఫార్సుగా చేస్తున్నందుకు వారిని సోమరి కోర్టు వారని ప్రజలు విమర్శిస్తున్నారట.

-విమలారామం



"నాకు అంత ఓపిక లేదు గురూ! పాసయితే సంతోషం. పోతే వాళ్ళే ఫీజులు కట్టుకుంటారు. ఇవన్నీ లెక్కలు, సైన్స్ సబ్జెక్టుల రోజులు. ఏదో చెప్పాలి కాబట్టి మా కోర్సులు మేం పూర్తిచేశాం. చదవమన్నాం. ఆపైన వాళ్ల అదృష్టం" ఇంక నేను సంభాషణ ముందుకు పొడిగించలేదు. మనం చేస్తున్న తప్పుల్ని గుర్తించకుండా అభం శుభం ఎరుగని పిల్లలపై నేరం మోపడం అన్యాయం. అలా పిల్లలకు సబ్జెక్టు పట్ల అన్యాయం చేయడం వల్లనే కదా సుజాత సోషల్ పోతుందేమో అని భయపడుతోంది.

ప్రీ పబ్లిక్ ఎగ్జామ్స్‌లో ప్రక్క అమ్మాయి రాసిన ఆన్సర్‌షీట్ తీసుకుని రాస్తున్న సుజాతను నేను పట్టుకున్నాను. పబ్లిక్‌లో ఇలా చేస్తే డీబార్ అవుతావని తీవ్రంగా మందలించాను.

అయితే సుజాత ధైర్యంగా చెప్పిన సమాధానం నన్ను ఆశ్చర్యపరిచింది.

"సార్! నిన్న రాత్రి ఏమాత్రం చదవడానికి అవకాశం లేకపోయింది నాకు. ఉదయం ఐదింటికి లేచి ఇడ్లీ పప్పురుబ్బి ఇడ్లీ వేసి ఊరంతా తిరిగి అమ్మి ఇంటికి వచ్చి వంట చేసి రెండు మెతుకులు తిని పరీక్షకు పరిగెత్తుకు వచ్చేశాను. చదువుకుందామని ఆశ ఉన్నా చదవలేని పరిస్థితి. చదువు చెప్పే అవకాశం ఉన్నా చెప్పని మాష్టార్లు ఉంటే నాలాంటి పిల్లలు ఏదైతే అదవుతుందని ఇలాంటి ప్రయత్నం చేస్తారు. పాపం ఆ అమ్మాయి షీట్ ఇవ్వలేదు. నేను బలవంతంగా లాక్కున్నాను. తప్పు నాది. ఆ అమ్మాయిని ఏమీ అనకండి"


అయితే అవతలి అమ్మాయి చాలా బాగా చదివే అమ్మాయి కావడంతో తీవ్రంగా భయపడిపోయి ఏడ్చేసింది. మరుసటిరోజు జ్వరం వచ్చి మానేసింది.

"పిల్లలేదో రాసుకుంటూ ఉంటారు. చూసీ చూడనట్టు పోవాలి సార్" అని వాళ్ల నాన్న విద్యాకమిటీ మెంబర్లు, హెడ్మాస్టర్ సమక్షంలో నాకు తలవాచేలా చీవాట్లు పెట్టాడు. పిల్లలు అలా తయారవ్వడానికి కారణం ఉపాధ్యాయులా? తల్లిదండ్రులా? పరిస్థితులా? ఎవరు కారణం? అందరమూ అన్న సమాధానం మనసుకు తోచి సంతృప్తిగా లేచాను.



## కేరళ కుట్టి

కేరళలోని తిరువళ్ళులో పుట్టిన అందాలభామ నయనతార అసలు పేరు డయానా కురియన్. ఈ నెల ఎనిమిదిన ఈ చంద్రముఖి తారకి 22 ఏళ్ళు నిండుతాయి(ట). ఈ భామ మొదటి చిత్రం హీరో. బాస్, గజిని, చంద్రముఖి, లక్ష్మి చిత్రాలతో పాటూ కలవణిన్ కాథాహాలి, శివకాశి, రప్పు కల్ తజకరావీరన్ వంటి తమిళ చిత్రాల్లో కూడా నటించింది. అందానికి అభినయానికి అధిక ప్రాధాన్యతనిచ్చే నయనతారనుంచి ముమ్ముందు మంచి పెర్‌ఫార్మెన్స్‌ని ఆశించవచ్చేమో!




★ ★ ★

అనుకున్నట్లుగానే పరీక్షా ఫలితాలు రెండోరోజు విడుదల అయ్యాయి. నా కొడుకు ప్రదీప్‌కు 551 మార్కులు వచ్చాయి. టౌన్ ఫస్ట్ ప్లేసులో నిలిచాడు. 90 శాతం రిజల్ట్ వచ్చింది మా పాఠశాలకు. క్లాస్‌టీచర్‌గా సంతోషిస్తూ ఆనందరావుకు ఫోన్ చేద్దామనుకునేంతలో అతనినుంచే ఫోన్ రావడం నాకు ఆశ్చర్యమనిపించింది.

"ఒక్కసారి అర్జంట్‌గా ఇంటికి రా! ప్లీజ్!" అని ఫోన్ పెట్టేశాడు.

నా మనసు కీడును శంకించింది.

అయిదు నిముషాలలో ఆనందరావు ఇంటికి చేరుకున్నాను.

గుమ్మంలోనే ఎదురైన ఆనందరావు నన్ను కావలించుకుని చంటి పిల్లాడిలా రోదించసాగాడు.

"ఉదయ్! నేను చేసిన పాపమే నా పిల్లాడిని బలి తీసుకుంది. నేను పిల్లలకు చదువు చెప్పకుండా చేసిన అన్యాయమే ప్రకాష్‌ను పొట్టన పెట్టుకుంది"

నేను కొయ్యబారిపోయాను. అప్రయత్నంగా కళ్ళల్లో గిర్రున తిరిగిన నీళ్ళు క్షణాల్లో జలజలా రాలిపోయాయి.

కళ్లు తుడుచుకుని అతన్ని మాటల్లో పెట్టే ప్రయత్నం చేశాను.

"అసలేం జరిగింది ఆనందరావు? నువ్వు కంగారుపడకుండా స్థిమితంగా కూర్చో. ఏం జరిగిందో వివరంగా చెబితే ఏం జరగాలో ఆలోచించవచ్చు" అన్నాను లేని ధైర్యం తెచ్చుకుంటూ.

"వాడి సోషల్ పరీక్ష పోయింది. ఏరా అని అడిగాను. "మీ ఫాదర్ సోషలే చెబుతారు కదా! కాన్వెంట్లో అర్థంకాకపోతే మీ ఫాదర్ చేత చెప్పించుకో" అనే వారట. నన్ను చదువు గురించి అడిగే ధైర్యం లేదు వాడికి. ఒకటి రెండుసార్లు "మార్కులు తక్కువ వస్తున్నాయేంట్రా" అంటే "ఈసారి బాగా తెచ్చుకుంటాను నాన్నా" అనేవాడు. ఆ కాన్వెంట్లో టీచర్‌కి అసలు చెప్పడమే రాదట. ఇంటర్ సిఇసి ఫెయిలైన క్యాండిడేటట. పైగా మేనేజ్‌మెంట్ దూరపుచుట్టమట. పిల్లలందరూ అతనికి భయపడి కంప్లయింట్ చేసేవారు కాదట.

పరీక్షలు రాసిన దగ్గరనుంచీ డల్‌గానే ఉన్నా పెద్దగా పట్టించుకోలేదు. నాకు తెలీకుండా ఎంత ఫైల్ తయారుచేశాడో చూడు" అంటూ ఓ ఫైల్ నా చేతిలో పెట్టాడు ఆనందరావు. అది వివిధ డైలీ పేపర్లలో నేరాలు-శిక్షలు, క్రైం కార్నర్స్-ఆత్మహత్యలు పేపర్ కటింగ్స్. వాటిల్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని, పురుగుల మందు తాగి, ఎలక్ట్రిక్ ప్లగ్‌లో వేలు పెట్టి...ఇలా ఆయా వార్తలలోని వాక్యాల దగ్గర అండర్‌లైన్ చెయ్యబడి ఉన్నాయి. ఆరోజు మా ఇంట్లో కూడా ఆ వార్తలు ఇంట్రెస్టుగా చదవడం నాకు గుర్తొచ్చింది.

ఏదో వార్తలు చదువుతున్నాడనుకున్నాను కానీ అతనిలో ఈ ఆలోచనకు బీజం పడిందని ఆనాడు నేను ఊహించలేదు.

పెళ్లిళ్ళ సీజన్ కావడంతో రిజల్ట్స్ వచ్చే సమయంలో తల్లీదండ్రీ మ్యారేజీకి వెళ్లారట. వాళ్ళు వచ్చాక తన ఫలితం చెప్పాడట ప్రకాష్. ముందు బాధపడినా పదిసార్లు అంటే బాధపడతాడని భార్యాభర్తలిద్దరూ ఏమీ అనలేదట. సాయంత్రం సినిమాకు వెళ్దాం అనుకున్నారట. ఒక అరగంటలో వస్తానని బయటకు వెళ్లాడట. స్టేషన్‌లో బయల్దేరి అప్పుడే వేగం పెరుగుతున్న ట్రైన్‌కు ఎదురుగా పరుగెత్తేశాడట. రైలు డ్రైవర్, చుట్టూ చూస్తున్న కొంతమంది ఎంతో వారించే ప్రయత్నం చేశారట. పోస్టుమార్టంకు తీసుకువెళ్లారట. ఇంకా హేండోవర్ చేయలేదట. ఎంతటి భయంకర నిర్ణయం. ఈ చావు ఎటెంప్ట్‌లోనైనా ఖచ్చితంగా సక్సెస్ అవ్వాలి అనుకున్నాడేమో. ప్రకాష్ ఎంత పనిచేశావయ్యా! నా మనసు మూగగా రోదిస్తూనే ఉంది. ఆ కార్యక్రమాలన్నీ అయ్యేటంతవరకూ ఆనందరావుకు చేదోడువాదోడుగా ఉన్నాను. మా స్టాఫ్ కూడా కొందరు సహకరించారు.

★ ★ ★

మూడురోజుల తర్వాత- సుజాత ఫోన్ చేసింది.

"సార్! సోషల్ సార్ గారి బాబు సూసైడ్ చేసుకున్నాడట కదండీ. పాపం సార్‌కి ఎంత కష్టం పెట్టాడు సార్ దేవుడు. చాలా బాధగా ఉంది సార్!" ఆ అమ్మాయి కంఠంలో బాధ స్పష్టంగా ధ్వనిస్తోంది. నాకు గుండె బరువెక్కిపోయింది.

"నీకు ఏ సబ్జెక్ట్‌లో పోయిందమ్మా!" మాట మార్చడం కోసం అడిగాను.

"సోషలే సార్! ముప్ఫయి నాలుగు వచ్చాయి. మొత్తం ఐదుగురం పరీక్ష తప్పినట్లు తెలిసింది సార్! మా బ్యాచ్ వందశాతం వస్తుందని మీరేంటో కలలు కన్నారు. కృషి చేశారు. కానీ ఒట్టు వేసి చెబుతున్నా సార్. ప్రీ పబ్లిక్‌లో మీరు కేకలేశాక ఈ పరీక్షలన్నీ కష్టపడి చదివి రాశాను సార్. ఒక్క బిట్టు కూడా కాపీ చేయలేదు సార్. మాకు సోషల్ పరీక్ష రెండురోజులు సిట్టింగ్ స్క్వాడ్ వచ్చారు సార్. ధైర్యం చేసి చూసి రాస్తే పాసయ్యేదాన్నే సార్. కానీ మీరే గుర్తొచ్చి మానేసా సార్! మేం ఫెయిల్ అయినందుకు బాధపడుతున్నారా సార్!" అడిగింది నెమ్మదిగా.

"మా కృషిలో లోపం లేనప్పుడు పిల్లలందరూ పాసవ్వాలని కోరుకోవడంలో తప్పులేదు కదమ్మా" అన్నాను సాలోచనగా.

ఫెయిల్యూర్‌ను ఏమాత్రం సహించలేని పిల్లల శాతం అధికంగా ఉన్న ఈరోజుల్లో ఆ అమ్మాయి తను బాధపడడం మానేసి "మీరు బాధపడుతున్నారా?" అని అడగడం నాలో ఆశ్చర్యాన్ని కలిగించింది.

"అది సరేగానీ సర్! మీ బాబుని, సోషల్ సారు బాబుని ఓసారి మా స్కూలుకు తీసుకువచ్చారు గుర్తుందా సార్! వాళ్లల్లో ప్రకాష్ ఎర్రటి అబ్బాయా? నల్లటి అబ్బాయా?" అడిగింది సుజాత.

"నల్లటి అబ్బాయి" అన్నాను నేను. వాళ్లకి కాన్వెంట్ లేని రోజున మాకు వర్కింగ్ డే అయితే ఆరోజు ప్రకాష్, ప్రదీప్‌లను మాతో స్కూలుకు తీసుకువెళ్లాను మా తెలుగు మీడియం స్కూలు వాతావరణం పరిచయం చేయాలనే ఉద్దేశ్యంతో.

"సార్! ఇలా అడుగుతున్నానని ఏమీ అనుకోకండి. మీరు ప్రతీరోజూ పాఠం ప్రారంభం చేయబోయేముందు సుమతీ శతకంలోని వినదగునెవ్వరు చెప్పిన పద్యం చదివి మరీ పాఠం మొదలెట్టేవారే! ఆ పద్యం సోషల్ సారు గారి అబ్బాయికి నేర్పలేదా సార్?" సుజాత అడిగింది. ఛెళ్ళున కొట్టినట్లయింది నాకు. సుజాత నా సమాధానం కోసం ఎదురుచూడలేదు.

"మీరా పద్యం అర్థవంతంగా నేర్పి ఉంటే ఆ అబ్బాయి అంత సాహసంగా చనిపోయేవాడు కాదేమో సార్! మరో విషయం సార్! ఉపాధ్యాయులుగా మీరు, మా తల్లిదండ్రులు ఎందరు సహకరించినా వ్యవస్థల్లో లోపాలు ఉన్నప్పుడు వందశాతం రావాలని కోరుకోవడం అత్యాశే కదా సార్! నా మాటలు మిమ్మల్ని బాధపెడితే క్షమించండి సార్! నేను ఇన్‌స్టంట్ పరీక్షకు కట్టి ఈసారి తప్పక పాసవుతాను. అలాగే నేను ఎవరికి ఏం చెప్పాలనుకున్నా ముందు మీరు చెప్పిన పద్యం చెప్పి అప్పుడు మొదలెడతాను. మీరెంత సక్సెస్ సాధించారో అంతే సాధిస్తాను. సోషల్‌సార్‌కి నా సానుభూతి తెలపండి సార్! నమస్తే!" సుజాత ఫోన్ పెట్టేసింది.

ఎవరు ఏం చెప్పినా వినాలి. అయితే తొందరపడకుండా బాగా ఆలోచించి నిర్ణయించుకోవాలి. ఆ గ్యాప్‌లో ఆవేశం చల్లారి సవ్యంగా ఆలోచించే అవకాశం ఏర్పడుతుంది. ఆనందరావుకిష్టం ఉన్నా లేకపోయినా ప్రకాష్‌కి ప్రదీప్‌తో పాటు తెలుగు పద్యాలు నేర్పించి ఉండాల్సింది. అవి నేర్పి ఉంటే ప్రకాష్ బ్రతికి ఉండేవాడేమో! ఫెయిలైన అమ్మాయి అయినా సుజాత మనసులో తను శాశ్వతంగా ఉండేలా తనకు తెలియకుండానే సక్సెస్ అయింది అనిపించింది నాకు.

★



## కీర్తి కిరీటాలు

బాలీవుడ్ అభిమానులైనా, టాలీవుడ్ అభిమానులైనా ఎంతో అభిమానంగా కీర్తించే కాజోల్ ప్రెగ్నెన్సీలో ఎన్నో బాధలు అనుభవించింది. దుష్మన్, దిల్‌వాలె దుల్హానియె లే జాయెంగే, రాజుచాచా, ఉద్ధార్‌కీ జింతగీ, గుప్త్, హమేషా వంటి చిత్రాల్లో నటించిన కాజోల్‌కి 1998లో విడుదలైన ఇష్క్, కుచ్ కుచ్ హోతాహై, ప్యార్ కియా తో డర్నాక్యా, ప్యార్ తో హోనా హి తా చిత్రాలు ఎంతో మంచిపేరు తెచ్చిపెట్టాయి.

